క్లుప్తంగా

బీజేపీ మండల అధ్యక్షుడిగా సైదులు



నకిరేకల్ : బీజేపీ నకిరేకల్ మండల శాఖ అధ్యక్షుడిగా బుడిగె సైదులు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి శుక్రవారం సైదులుకు నియామక పత్రం అందజేశారు.

జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా రాములు



బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన చనగాని రాములు నియామకమయ్యారు. ఈ మేరకు రాములుకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

నాంపల్లి : మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన ఊరుపాక మల్లమ్మ, ఋషిపాక కృష్ణయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. బాధిత కుటుంబాలను రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి పరామర్శించి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ అంగిరేకుల పాండు రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

పాఠశాలకు వితరణ

నాంపల్లి : మండలంలోని దామెర ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి నిర్వాణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు వనం మహేష్ శుక్రవారం రూ.50వేల విలువ గల బోధనాభ్యసన పరికరాలు, మైక్‌సెట్ అందజేశారు. కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయుడు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య, రమణ, ఉజ్వల, శ్రవణ్, శిరీష, రవి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు స్వాగతం

నార్కట్‌పల్లి : గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు గోవుతో అఖిల భారత గో సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలకృష్ణ గురుస్వామి చేపడుతున్న పాదయాత్ర శుక్రవారం నార్కట్‌పల్లికి చేరుకుంది. యాత్రకు మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం సభ్యులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం వ్యవస్థాపకుడు పెండోట సోమయ్య, అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు, సత్యనారాయణ, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.ధన్‌రాజ్, ప్రధాన కార్యదర్శి టి.సుధారాణి, డి.రాజశేఖర్, ఆర్.శ్రీనివాస్, టి.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్ సంఘం క్యాలెండర్ ..

ప్రభుత్వ లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్లను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు హేమ్లా నాయక్, ఇంటర్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి శిల్ప, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, కోశాధికారి ధనమ్మ, సంయుక్త కార్యదర్శి రామకృష్ణ, నర్సిరెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా యాదవ సంఘం భవనంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



యాదవ సంఘం ఆధ్వర్యంలో..

నకిరేకల్(శాలిగౌరారం): గ్రామపంచాయతీ కారోబార్స్, సిబ్బంది ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఎంపీఓ పద్మ శుక్రవారం శాలిగౌరారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. గంగరాములు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువజన వారోత్సవాలు

నాంపల్లి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జాతీయ యువజన వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపన్యాస, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్నాటి శ్రీహరి, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ముత్యం వెంకన్న, రజినీకాంత్, శవ్వ శ్రీనివాస్, సైదులు, ముత్యాలు, ప్రసన్నలత, శైలజ, సమత, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు

రామగిరి(నల్లగొండ): వైకుంఠ ఏకాదశి వేడుకలను శుక్రవారం నల్లగొండ పట్టణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు దేవతామూర్తులను ఉత్తర ద్వారం నుంచి దర్శించుకున్నారు. పట్టణంలోని రామగిరి రామాలయం, పానగల్లు, వీటీ కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కోలాటాలు, నృత్యాల నడుమ ఉత్సవ మూర్తులను ఊరేగించారు. రామగిరి రామాలయంలో జిల్లా జడ్జి ఎం.నాగరాజు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. వీటీ కాలనీలోని శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి దంపతులు పూజలో పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పట్టణ ప్రజలు తెల్లవారుజామునుంచే ఆలయానికి వచ్చి స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, ఆలయ చైర్మన్ గుండా వెంకటయ్య, లింగాల వెంకన్న, నర్సింహులు, వెంకన్న పాల్గొన్నారు.

కట్టంగూర్ : ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో గల ఆలయాల్లో ఉత్సవ మూర్తులను ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శనం చేసుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో లక్ష్మీనారాయణస్వామి, గోదా రంగనాయకస్వామి, సీతారామ చంద్రమూర్తుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ, అశ్విన్‌కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన యజ్ఞంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, బండారు అరుణ్‌గుప్తా, యాదయ్య నాగమ్మ,



రామగిరి రామాలయంలో వేడుకల్లో పాల్గొన్న భక్తులు



నకిరేకల్ : స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చెగోని సైదులులక్ష్మి, కొంపెల్లి లక్ష్మయ్యమంగమ్మ, రమేష్, రెడ్డిపల్లి సైదులు, గోపి ఉన్నారు.

చందుపట్లలో ..

చందుపట్ల గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయ చైర్మన్ కిషన్ రావు, మాజీ ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న, మలిగిరెడ్డి రంగారెడ్డి, వనం చందర్‌రావు, పుట్ట నాగయ్య, కొప్పు సత్తయ్య, పానుగోటి జలందర్, అయిటిపాముల రాజు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం, పెద్దకాపర్తిలో హరిహర భక్త భజన మండలి ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గుజ్జరి యాదగిరి, మోర రాములు, ఎదుళ్ల లక్ష్మీ, పొట్లపల్లి ధనమ్మ పాల్గొన్నారు.

నకిరేకల్(శాలిగౌరారం): ముక్కోటి ఏకాదశి వేడుకలు శాలిగౌరారం లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో కనులపండువగా జరిగాయి. శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతాదేవి ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు శేషభట్టర్ నర్సింహాచార్యులు, రత్నమాచార్యులు, జగన్మోహనాచార్యులు, జ్ఞానా నందాచార్యులు, శ్రీకాంతాచార్యులు, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గోపలాయపల్లి గ్రామ సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయం, నార్కట్‌పల్లిలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు కృష్ణమాచార్యులు. గోపాలాయపల్లి ఆలయ అనువంశిక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రాజేశ్వరిదేవి, దోసపాటి ప్రసాద్, విష్ణుమూర్తి, ఐతరాజు రమేష్, పసునూరి రమేష్, రామలింగయ్య, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, భారత్, భద్రాచలం పాల్గొన్నారు.



పానగల్లులో గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు



రామగిరి రామాలయంలో ఉత్తర ద్వార దర్శనంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు



నల్లగొండ : సిద్ధార్థ కాలనీలో పాశురాలు చదువుతున్న భక్తులు



నల్లగొండ సిద్ధార్థకాలనీలో స్వామివారి ఊరేగింపు



కట్టంగూర్ : లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో...



శాలిగౌరారం మండల కేంద్రంలో..



పూజలో పాల్గొన్న జిల్లా జడ్జి నాగరాజు దంపతులు



చిట్యాల: నేరడ రామాలయంలో..



నకిరేకల్ : చందుపట్లలో..



నార్కట్‌పల్లి : శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



నల్లగొండ వీటీ కాలనీలో పూజలో పాల్గొన్న గుమ్ముల మోహన్‌రెడ్డి దంపతులు

కనీస వేతనం అమలు చేయాలి

నల్లగొండ టౌన్: ఆశా కార్యకర్తలకు రూ.18 వేల కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మంత్రి పీఏకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో దండంపల్లి సత్తయ్య, కోలె సత్యనారాయణ, ఈమగాని గణేశ్, పార్వతమ్మ, కల్పన, మల్లేశ్వరి, స్వర్ణ, సౌజన్య, విజయకుమారి, ప్రేమలత, రాధ, వీరభద్రం పాల్గొన్నారు.

నకిరేకల్ : ఆశా కార్యకర్తలకు కనీసం వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పెంజర్ల సైదులు, వంటిపాక వెంకటేశ్వర్లు, ఆదిమల్ల సుధీర్, ఆశా కార్యకర్తల సంఘం జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మ, బెరుకు ధనలక్ష్మీ, సునిత, చంద్రకళ, లక్ష్మీ, జయమ్మ, భూలక్ష్మీ, శ్రీదేవి ఉన్నారు.

మునుగోడు: ఆశా కార్యకర్తలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట మండలంలోని ఆశా కార్యకర్తల నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని క్యాంపు కార్యాలయంలోని సిబ్బందికి అందజేశారు. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, జేర్రిపోతుల ధనంజయ్య, ఏర్పుల పద్మ, మంజుల, రాణి, భీమనపల్లి అరుణ, దుర్గమ్మ, అనిత, జ్యోతి, పద్మ పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్: వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

నాంపల్లి : తమకు నెలకు రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు వద్ద ధర్నా, నిరసన కార్యక్రమానికి నాంపల్లి నుంచి భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో వరికుప్పల ముత్యాలు, నాగమణి, అలివేలు, వరలక్ష్మీ, కవిత, సైదమ్మ, జ్యోతి, శోభ, భాగ్యమ్మ, పద్మ, లలిత, అరుణ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని వినతి

నల్లగొండ టూటౌన్: ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా ఎకరానికి రూ.10 వేలు విడుదల చేయాలని బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో ఏఓ మోతీలాల్‌కు వినతి పత్రం అందజేశారు. 50 శాతం మంది రైతులు రుణ మాఫీ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతు భరోసా కౌలు రైతులకు వర్తింపజేయాలని, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు చెల్లించాలని విన్నవించారు. వినతి పత్రం అందజేసిన వారిలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి, బీపంగి జగ్జీవన్‌రామ్ ఉన్నారు.

భగవద్గీత గ్రంథాల పంపిణీ

చండూరు : వైకుంఠ ఏకాదశి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చండూరు లో శుక్రవారం ఇంటింటికీ శ్రీమద్ భగవద్గీత గ్రంథాలను తేలుకుంట్ల శత్రయ్య, దాచేపల్లి సంపత్, కోమటి వీరేశం, సంగు జానయ్య, కొంపల్లి అచ్చయ్య గౌడ్, రుద్ర నాగరాజు దాతల ఆర్థిక సహకారంతో అందజేశారు. కార్యక్రమంలో కందాల శ్రీనివాసాచార్యులు, జిల్లా ప్రఖండ కార్యదర్శి కోటగిరి సంతోష్, జిల్లా సంఘటన మంత్రి వంశీ, సామ రఘుమారెడ్డి, ఏనుగు వెంకట్‌రెడ్డి, కోడి శ్రీనివాసులు, కృష్ణారావు, తాడిశెట్టి యాదయ్య, బుర్రి లింగారెడ్డి, గంజి భిక్షం భూతరాజు శివ పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

• నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: పేద ప్రజల సంక్షేమానికి, ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మందికి మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం చిట్యాలలో ఆయన అందజేసి మాట్లాడారు. తహసీల్దార్ కృష్ణ నాయక్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, చిట్యాల పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్‌లు అంతటి వెంకటేష్‌గౌడ్, జనగాం రవీందర్‌గౌడ్, ఆవుల యాదయ్య, బట్టు అయిలేష్, బొంతల అంజిరెడ్డి, గోలి గణేశ్, ఆవుల జానయ్య పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంపిణీ చేశారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఉమేష్, బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, బండా సాగర్‌రెడ్డి, సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, జేరిపోతుల భారత్, గాయం శ్యాంసుందర్‌రెడ్డి, పశుపతి పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 112 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు. డీసీసీబీ వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఆర్‌ఐ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, శ్రీనివాస రెడ్డి, దానయ్య, శంకర్‌రెడ్డి, ఐతగోని నర్సింహ, కృష్ణ, బూరుగు శ్రీను, మర్రి రాజు, సాయిలు, వీరస్వామి, శేఖర్ తదితరులు ఉన్నారు.

బహుమతులు అందజేత

నకిరేకల్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన మహిళలకు మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత, డాక్టర్ సుష్మ బహుమతులు అందజేశారు.

క్రీడలు ప్రారంభం

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో స్టార్ ప్లేయర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను స్థానిక తహసీల్దారు రాములు శుక్రవారం ప్రారంభించారు. కార్యదర్శి షఫీ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్, మల్లేశం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చిట్యాల : సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినులను శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. బడుగు అరుణ, ఏశమల్ల నాగయ్య, జానకి, రంగా రామలింగయ్య, సతీష్, తోట చంద్రశేఖర్, ఉప్పల పద్మ, అండాలు, బొప్పని యాదయ్య, పొట్టబత్తుల శ్రీనివాస్, విజయలక్ష్మీ, రాధ, రఘు పాల్గొన్నారు.

డీపీఆర్ ఆమోదించడం హర్షణీయం

చండూరు : డిండి ప్రాజెక్టుకు డీపీఆర్ ఆమోదించడం హర్షణీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, చిట్టిమల్ల లింగయ్య, ఈరటి వెంకన్న, స్వామి ఉన్నారు.

మన్మోహన్ సింగ్‌కు నివాళి

నకిరేకల్: సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన మహనీయుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ కె.అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మన్మోహన్ సింగ్ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ జెల్లి యాదయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ హరిత, అధ్యాపకులు నాగు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాసాచారి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్, ఉపేందర్, నర్సింహాచారి పాల్గొన్నారు.

• పాఠశాలలు, కళాశాలల్లో ముగ్గుల పోటీలు



నల్లగొండ టౌన్: భారత్ భవిత స్కూల్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



రామగిరి(నల్లగొండ): ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు



చిట్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..



మునుగోడులో..



చండూరు సన్‌షైన్ పాఠశాలలో..



నకిరేకల్ : ఏవీఎం విద్యాసంస్థల ఆవరణలో..

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి



సముద్ర ఇన్ లాడ్జిని ప్రారంభిస్తున్న వెంకయ్య, అమరేందర్‌రెడ్డి

నల్లగొండ: నాణ్యమైన సేవలు అందించి ప్రజల విశ్వాసం పొందాలని నల్లగొండ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, సముద్రాల వెంకయ్య సూచించారు. శుక్రవారం నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్‌లో సముద్ర ఇన్ లాడ్జిని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో సేవలందించేందుకు ఆధునిక హంగులతో లాడ్జిని నిర్మించిన సముద్రాల శ్రీనివాస్‌ను అభినందించారు. నిర్వాహకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులు, రాజకీయ నాయకులు, వీఐపీలు, అధికారులు బస చేసేందుకు విలాసవంతమైన సౌకర్యాలతో ఏసీ, నాన్ ఏసీ రూమ్స్, లగ్జరీ రూమ్స్, మీటింగ్ హాల్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సముద్రాల శ్రీనిధి, గోపగాని మెహర్‌బాబా, కొనకంచి విజయ్‌కుమార్, డాక్టర్లు పీవీఎస్.మూర్తి, హిమవంతరెడ్డిలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి



మాట్లాడుతున్న ఎస్పీ



నృత్యం చేస్తున్న విద్యార్థులు

రామగిరి(నల్గొండ): విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. నల్లగొండలోని మాంట్‌ఫోర్ట్ సీబీఎస్ ఈ పాఠశాలలో శుక్రవారం జరిగిన దశాబ్ది ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నల్లగొండ బిషప్ కర్ణం ధమన్ కుమార్, ప్రిన్సిపాల్ బ్రదర్ బాల ఇన్న, కరస్పాండెంట్ బ్రదర్ ఉదయ్ కుమార్ రెడ్డి, బ్రదర్ చాకో, బ్రదర్ పిటి జోసెఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నల్లగొండ: పట్టణంలోని మాధవనగర్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జీబీఎస్)లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, రాజకీయ నాయకుల వేషధారణలో అలరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు.

లబ్ధిదారుల జాబితా విడుదల చేయాలని ర్యాలీ

నల్లగొండ టౌన్: పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లాటరీ ద్వారా ఎంపిక చేసిన జాబితా విడుదల చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష ముగింపు సందర్భంగా శుక్రవారం గడియారం సెంటర్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ అశోక్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అవుట రవీందర్, తుమ్మల పద్మ, దండంపల్లి సరోజ, మధుసూదన్‌రెడ్డి, వెంకటయ్య, ఎస్‌కె. లతీఫ్, సుల్తానాబాయ్, నగీనా, ఫాతిమా, లక్ష్మి, ప్రభాకర్, భిక్షమయ్య, రవీంద్ర, రేణుక, సుజాత పాల్గొన్నారు.